

తెలంగాణ మహిళలకు మరో శుభవార్త

2 లో..

నేటి ప్రభాత

# సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

TGTEL/25/A0784

## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

**అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.**

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

**9100900918**
**9100900931**

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | సోమవారం | 14 - 07 - 2025 | సంపుటి : 1 | సంచిక : 42 | పేజీలు : 8 | వెల : 4/-

# ఉజ్జయిని మహంకాళి బోనాలు

- పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- లష్కర్ బోనాలకు సికింద్రాబాద్‌లో భారీ బందోబస్తు




(నేటి ప్రభాత సూర్య-పొలిటికల్ బ్యూరో)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బోనాల ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. మరీ ముఖ్యంగా హైదరాబాద్ బోనాల ఉత్సవాల గురించి ప్రత్యేకించి చెప్ప నక్కర్లేదు. ఇదిలావుంటే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. డప్పు చప్పుళ్లు, పోతురాజుల వీరంగాలు, ఘటాల ఊరేగింపుతో జాతర ప్రారంభ మైంది. మహంకాళి అమ్మవారికి తెల్లవా రుజామునే మహామంగళ హారతి ఇచ్చి జాతరను ప్రారంభించారు. లష్కర్ బోనా లని పిలవబడే ఉజ్జయిని బోనాల జాతర 2 రోజులపాటు జరగనుంది. జాతర సందర్భంగా మహంకాళి

మిగతా 2వ పేజీలో..





- దాడి సమయంలో ఆఫీసులోనే మల్లన్న
- రక్షణగా నిలిచిన గన్‌మెన్లు
- కాల్పులు జరిపిన గన్‌మెన్లు
- జాగృతి కార్యకర్త భుజం మీదుగా దూసుకెళ్లిన బుల్లెట్
- కార్యాలయమంతా రక్తసిక్తం
- ఆఫీసులో ఫర్నీచర్ ధ్వంసం
- కవితపై అనుచిత వ్యాఖ్యలే కారణమా?
- మిమ్మల్ని పాతాళానికి తొక్కేస్తా : తీన్మార్ మల్లన్న
- కేసీఆర్ కుటుంబం నన్ను చంపే కుట్ర చేస్తోంది

# క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడి

## తెలంగాణ జాగృతి కార్యకర్తల ఘాతుకం

(నేటి ప్రభాత సూర్య-పొలిటికల్ బ్యూరో)

హైదరాబాద్ ఉప్పల్ పరిధి మేడిపల్లి లోని తీన్మార్ మల్లన్న కార్యాలయంలో ఆదివారంనాడు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. కార్యాలయ మంతా రక్తసి క్తమైంది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై తెలంగాణ జాగృతి కార్యకర్తలు దాడి చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై మల్లన్న చేసిన అను చిత వ్యాఖ్యలే ఈ దాడికి కారణంగా తెలుస్తోంది. దాడి సమయంలో మల్లన్న కార్యాలయంలోనే ఉండగా ఆయన గన్ మెన్లు రక్షణగా నిలిచారు. పరిస్థితి అదుపు తప్పడంతో ఐదు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. కార్యా లయ ఫర్నిచర్ ధ్వంసం కావడంతో పలువురికి గాయాలయ్యాయి. ఇదిలా వుంటే జాగృతి కార్యకర్తలను అదుపు చేయడానికి మల్లన్న గన్‌మెన్ గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ సమయంలో ఓ బుల్లెట్ జాగృతి కార్యకర్త భుజం మీదుగా దూసుకెళ్లడంతో అతడికి గాయమైంది. మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన తెలంగాణ రాజకీయాల్లో ఉద్రి క్తతకు దారితీసింది.

వివరాలలోకి వెళ్లితే.. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కార్యాలయంపై దాడి జరిగింది. హైదరాబాద్ ఉప్పల్ పరిధి మేడిపల్లిలో ఉన్న ఆఫీసుపై

మిగతా 2వ పేజీలో..



## మిమ్మల్ని పాతాళానికి తొక్కేస్తా

### తీన్మార్ మల్లన్న ఛాలేంజ్

తన కార్యాలయంపై జాగృతి కార్యకర్తల దాడి చేయడంపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత, ఆమె కుటుంబమే తనను చంపిం చడానికి కుట్ర పన్నారని ఆరో పించారు. బీసీ ఉద్యమాన్ని ఆపా లని చూస్తే పొరపాటేనని హెచ్చ రించారు. తన

మిగతా 2లో..



## నిన్ను వదిలిపెట్టేది లేదు..

- తీన్మార్ మల్లన్న కవిత ఫైర్
- మల్లన్నపై శాసనమండలి చైర్మన్ కు ఫిర్యాదు
- ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని డిమాండ్
- మల్లన్నపై ప్రభుత్వ చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం
- ఫైరింగ్ ఘటనపై సీఎం.. డీజీపీ విచారణ చేయించాలి

2 లో..



## ఏం తమ్మీ బాగున్నవా

- ఆ పలుకు ఇక ఎంతో దూరం
- నటుడు కోటా శ్రీనివాసరావు కన్నుమూత
- తెలంగాణ యాసకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన నటుడు
- రాజకీయాలలోనూ రాణించి..ఆపై దూరం
- కోటా మరణం పట్ల సంతాపం తెలిపిన ప్రముఖులు

2 లో..

తెలంగాణ యాస ఎవరినైనా ఇట్టే కట్టి పడేస్తుంది. అలాంటి యాస పలుకులు పలికి వాటికి మరింత ఔనత్యం తెచ్చేప్రయత్నంచేసిన నటుడు, తెలుగు సినీపరిశ్రమపై చెరగని ముద్రవేసిన విలక్షన నటుడు కోట శ్రీనివాసరావు తన అభిమాన ప్రేక్షకులందరికీ దూరమ య్యారు. ఆయన ఆదివారం నాడు కన్నుమూశారు.

## కంటిచూపు సమస్యతో ఎవరూ ఉండకూడదు



- అలాంటి బాధితులు లేకుండా చేయడమే నా లక్ష్యం
- విద్యార్థుల్లో పోటీత్వం పెరగాలి
- విజేతలకు నగదు బహుమతులు అందిస్తా
- మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి

నల్గొండ- నేటి ప్రభాత సూర్య:

తన మునుగోడు నియోజకవర్గంలో కంటి సమస్యతో బాధపడేవారు ఏ ఒక్కరు లేకుండా చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. అలాంటి బాధితులు నా నియోజకవర్గంలో లేకుండా చేయ డమే తన ధ్యేయమని ఆయన వెల్లడిం చారు. ఆదివారం మునుగోడు నియో జకవర్గంలోని మర్రిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోమటిరెడ్డి సుశీ లమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన ఐదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రభుత్వ పాఠశా లలో చదివే విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలని పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు బహు మతులు అందజేశారు. అనంతరం కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మిగతా 2వ పేజీలో..


# మేడ మీద మేడ అనుమతులు ఏడా?

- సరూర్‌నగర్ సర్కిల్‌లోని అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎక్కడ
- మచ్చు కైనా కనిపించని సెట్‌బ్యాక్‌లు
- కుర్చీలకే పరిమితమవుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- అధికారుల భరోసాతో యథేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు
- అవినీతి సొమ్ముకు కట్టుబడి ఉంటున్న సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు

ఎల్బీనగర్ జోన్ ప్రతినిధి- నేటి ప్రభాత సూర్య :

అనుమతులు లేని భవనాలను కూల్చి వేయండి ప్రభుత్వం చెపుతుంటే.. అందుకు విరుద్ధంగా వ్యవహారిస్తున్నారు సరూర్‌నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు..ఏలాంటి అనుమతులు లేకుండా నిబంధనలు తుంగలో తొక్కి సెల్లార్ తో పాటు బహుళ అంతస్తూ భవనం నిర్మిస్తున్నా పట్టి పట్టనట్లు అధికారులు వ్యవహరించిన తీరు చూస్తుంటే లక్షల్లో దండుకొని చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మున్సి పల్ ఆఫీస్ కి కూత వేటు దూరంలో నిర్మాణం జరుతున్న విషయంపై పలు పిర్యాదు లు వెళ్ళు వేత్తిన అధికారులు


మిగతా 2వ పేజీలో..



# చిన్నబోయిన సన్నాలు!

## దిగొచ్చిన సన్న బియ్యం ధరలు

- రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయాల ఫలితమే?
- ఒకపుడు క్వింటాల్ బియ్యం రూ.6వేలకు పై మాట
- ఇపుడు క్వింటాల్ రూ.4 వేల నుంచి రూ. 4.500
- సర్కారు నిర్ణయం సత్ఫలితం
- రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా
- బహిరంగ మార్కెట్‌లో తగ్గిన డిమాండ్
- ఫలితంగా దిగొచ్చిన సన్న బియ్యం ధరలు



(నేటి ప్రభాత సూర్య-జనరల్ బ్యూరో) :

తెలంగాణలో సన్న బియ్యం తినే ప్రజలకు ఇది శుభవార్తే. రాష్ట్రంలో సన్నబియ్యం ధరలు భారీగా తగ్గాయి. సన్నవడ్లకు కాం గ్రెస్ సర్కార్ బోనస్ ప్రకటించటం, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ, మూడు నెలలకు ఒకేసారి రేషన్ ఇవ్వంట కారణంగా ప్రస్తుతం మార్కెట్‌లో సన్నబి య్యం ధరలు తగ్గాయి. గతంలో రూ. 5 వేలకు పైగా ఉన్న క్వింటా ధరలు.. ప్రస్తు తం రూ. 4వేలకు పడిపోయాయి. దీంతో మధ్యతరగతి ప్రజలకు ఆనందం వ్యక్తం చేస్తుండగా వ్యాపారులు గిరాకీ లేక ఆవే దన చెందుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణ యాలు మార్కెట్లో సన్న బియ్యం ధరలు తగ్గేలా చేశాయి. గతంలో క్వింటా 5 వేల నుంచి ఆరువేల మధ్య పలికిన ధరలు ప్రస్తుతం భారీగా తగ్గిన పరిస్థితి కనిపి స్తుంది. ప్రస్తుతం క్వింటా సన్న బియ్యం ధర 4000 రూపాయల నుంచి 4500 మధ్య అమ్ముడవుతున్న పరిస్థితి ఉంది. ఇదిలావుంటే, జూన్ నుంచి క్రమంగా బియ్యం ధఅలు తగ్గుతున్నాయి. జూలై మొదటి వారంలో మరింత పడిపోయా యి. గత ఏడాది క్వింటాల్ రూ.5,600 ఉన్న హెచ్‌ఎంటీ రకం బియ్యం ధర ఇప్పుడు రూ.4,600కు తగ్గింది. కర్నూల్ మసూరి రకం రూ.4,000కు చేరుకోగా, జై శ్రీరాం రకం రూ.5,800 నుంచి రూ.4,600కు పడిపోయింది. ఆర్ఎన్ ఆర్, సాంబా రకాల ధరలు కూడా క్విం టాల్ రూ.1,000 వరకు తగ్గాయి. ఇక సన్నబియ్యం ధరలు బాగా తగ్గడానికి సీఎం రేవంత్ తీసుకున్న నిర్ణయాలే కార ణమని ప్రస్తుతం తెలంగాణలో చర్చ జరు గుతుంది. తెలంగాణ రాష్ట్రంలో సన్నరకం వడ్లపైన 500 రూపాయలు బోనస్ ప్రక టించడంతో సన్నబియ్యం

మిగతా 2వ పేజీలో..



## ఉజ్జయిని అమ్మవారికి పొన్నం మొక్కులు

- తొలి బోనం సమర్పించిన మంత్రి దంపతులు
- అమ్మవారిని దర్శించుకొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

(నేటి ప్రభాత సూర్య-జనరల్ బ్యూరో)

ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి ఆలయాన్ని అధికారులు సుంద రంగా తీర్చిదిద్దారు. అమ్మవారి కీర్త నలతో గుడి పరిసరాలు హోరెత్తు తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున అమ్మవారికి మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు తొలి బోనం సమర్పించారు. ఆదివారం వేకువ జామునుంచే పెద్ద సం ఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శిం చుకుని బోనాలు సమర్పిస్తున్నారు. ఉదయం 4 గంటలకు జిల్లా ఇన్ చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ దం పతులు ఉజ్జయిని మహాకాళి అమ్మ వారికి తొలిబోనం సమర్పించారు. అనంతరం మంత్రి

మిగతా 2వ పేజీలో..



# కంటిచూపు సమస్యతో ఎవరూ ఉండకూడదు

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ ఇప్పటికే నాలుగు ఉచిత కంటి వైద్య శిబిరాలతో 682 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేయించమ న్నారు. 10వేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో 900 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 230మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు. వెంటనే 129 మందిని హైదరాబాద్ గచ్చిబౌలిలోని శంకరా కంటి ఆసుపత్రికి ఆపరేషన్‌కి తరలించారు. మిగిలిన 101 మందిని తర్వాత పంపిస్తామన్నారు. 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థినికి రూ.15000, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినికి రూ.10000, తృతీయ స్థానం సాధించిన విద్యార్థినికి 7500 రూపాయల నగదు అందించి, మెమెంటో అందించారు. కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్యార్థినుల సంఖ్య ఎక్కువగా ఉండడం సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే తన సొంత నిధులతో ఖాళీగా ఉన్న ఫస్ట్ ఫ్లోర్ పై నాలుగు రూములు నిర్మించి ఇస్తానని, రేపటినుండే నిర్మాణ పనులు మొదలుకావాలని ఆదేశించారు. కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసిలు పాశం సురేందర్ రెడ్డి మేతరి యాదయ్య, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్ ఆయా గ్రామాల మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు. తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు మరో శుభవార్త

## ఈ నెల 18లోపు అకౌంట్లో వడ్డీ రాయితీ

(నేటి ప్రభాత సూర్య-జనరల్ బ్యూరో)

తెలంగాణ ప్రభుత్వం వరసబెట్టి రాష్ట్రంలోని మహిళలకు శుభవార్తలందిస్తోంది. తాజాగా మహిళా స్వయం సహాయక సంఘాలు ఖాతాలలో వడ్డీ రాయితీ డబ్బులు జమ చేయబోతోంది. ఇందుకోసం రూ.344 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. ఈ నిధులను జిల్లాల వారీగా బ్యాంకులకు విడుదల చేసింది. ఈ 344 కోట్ల రూపాయల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.300 కోట్లు, పట్టణాలలో ఉండే స్వయం సహాయక సంఘాల కోసం రూ.44 కోట్లు కేటాయించారు. వడ్డీ రాయితీ నిధులను గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్త ద్వారా పంపిణీ చేస్తారు. అయితే ఈ వడ్డీ రాయితీ డబ్బులు మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లోకి జూలై 18లోపు జమ కానున్నట్లు తెలిసింది.

# ఉజ్జయిని మహంకాళి బోనాలు

మొదటిపేజీ తరువాయి..

అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివస్తున్నారు.

## పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సికింద్రాబాద్‌లోని ఉజ్జయిన మహంకాళి బోనాల జాతరకు హాజరయ్యారు. అమ్మవారికి సీఎం రేవంత్ ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ముఖ్యమంత్రికి వేదాశీర్వచనాలు ఇచ్చా రు. అమ్మవారికి మంత్రి కొండా సురేఖ బోనం సమర్పించుకున్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని సీఎం రేవంత్ రెడ్డి ప్రార్థించారు. సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# చిన్నబోయిన సన్నాలు!

మొదటిపేజీ తరువాయి..

సాగు చేసిన వారి సంఖ్య బాగా పెరిగింది. సన్నబియ్యం సాగు విస్తీర్ణం దాదాపుగా గతంతో పోల్చుకుంటే రెట్టింపయింది. ఎక్కువగా సన్న బియ్యం సాగు చేయడం వల్ల పెద్దగా సన్నబియ్యం కొనుగోలు చేస్తున్న దాఖలాలు మార్కెట్లో కనిపించడం లేదు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ కి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల్లో గత కొద్ది నెలలుగా సన్నబియ్యం పంపిణీ జరుగుతుంది. ఇక ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని, అదికూడా సన్న బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేశారు. దీంతో సన్న బియ్యం కొనుగోలు చేసే వారి సంఖ్య మరింత తగ్గింది. ఫలితంగా మార్కెట్లో ధరలు బాగా పడిపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా 2.60 కోట్ల మంది రేషన్ లబ్ధిదారులకు 17349 రేషన్ షాపుల ద్వారా మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ చేయడంతో, ఈ భారీ పంపిణీతో బహిరంగ మార్కెట్లో సన్నబియ్యం డిమాండ్ బాగా తగ్గింది. తెలంగాణ రాష్ట్రంలోని సన్నబియ్యం వాడకం తగ్గింది అంటే, గతంలో ఇతర రాష్ట్రాల నుంచి ఉన్న డిమాండ్ కూడా ప్రస్తుతం పడిపోయింది.వదిలిపెట్టేది లేదు. తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల నుండి సన్నబియ్యం ఆర్డర్లు తెలంగాణ రాష్ట్రానికి బాగా తగ్గడం వల్ల కూడా సన్న బియ్యం ధరలు పడిపోయాయి. జూన్ నుంచి క్రమంగా బియ్యం ధర తగ్గుతున్న పరిస్థితి ఉంది .ఇక సన్న బియ్యం ధరలు మార్కెట్లో తగ్గడం సామాన్య మధ్య తరగతి ప్రజలకు కాస్త రిలీఫ్ ని ఇస్తున్నాయి.



# ఏం తమ్మీ బాగున్నవా

- ఆ పలుకు ఇక ఎంతో దూరం
- నటుడు కోటా శ్రీనివాసరావు కన్నుమూత
- తెలంగాణ యాసకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన నటుడు
- రాజకీయాలలోనూ రాణించి..ఆపై దూరం
- కోటా మరణం పట్ల సంతాపం తెలిపిన ప్రముఖులు

(నేటి ప్రభాత సూర్య-జనరల్ బ్యూరో)

తెలంగాణ యాస ఎవరినైనా ఇట్టే కట్టిపడేస్తుంది. అలాంటి యాస పలుకులు పలికి వాటికి మరింత ఔనత్యం తెచ్చేప్రయత్నంచేసిన నటుడు, తెలుగు సినీపరిశ్రమపై చెరగని ముద్రవేసిన విలక్షన నటుడు కోట శ్రీనివాసరావు తన అభిమాన ప్రేక్షకులందరికీ దూరమయ్యారు. ఆయన ఆదివారంనాడు కన్నుమూశారు. ఆయన మరణం పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ తదితర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. ఆంధ్రా ప్రాంతానికి చెందిన వారైనప్పటికీ కోటా శ్రీనివాసరావు తన యాసలో తెలంగాణ పలుకులు పలికి వాటికి ప్రత్యేకత తీసుకొచ్చారు. తెలంగాణ భాషా అంటే తనకు ఎంతో ఇష్టమని పలుమార్లు చెప్పారు కోటా శ్రీనివాసరావు. ఏం తమ్మీ బాగున్నవా.. అని ఎవరైనా పలకరిస్తే, ఠక్కున గుర్తొచ్చే పేరు కోట శ్రీనివాసరావు శ్వాస ఆదివారంనాడు అకస్మాత్తుగా ఆగిపోయింది. విజయవాడ సమీపంలోని మారుమూల గ్రామం నుంచి 1970ల్లో హైదరాబాద్‌కు వచ్చిన కోటా శ్రీనివాస రావుకు.. తెలంగాణ, ఈ ప్రాంత యాస అన్నా చాలా ఇష్టం. విలన్‌గా, కమెడియన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా అంచెలంచెలుగా ఎదిగారు. మనుషుల్లో ఉన్న ప్రతి సైకలాజికల్ క్యారెక్టర్‌నూ.. ఆయన తెరపై చూపించారు. హావభావాలే కాదు.. చెప్పే ప్రతిడైలాగ్ మాడ్యులేషన్.. కొలతల కట్టి చెప్పినట్టు ఉంటుంది. ఏ ప్రాంత యాసైనా అవలీలగా పలికేవారు కోటా.

## ప్రతిఘటన చిత్రంతో మలుపు తిరిగిన కోటా భవిత్వం

'ప్రతిఘటన' సినిమాతో కోటా శ్రీనవాస రావు జీవితం మలుపు తిరిగింది. ఉషాకిరణ్ మూవీస్ నిర్మాణంలో వచ్చిన ఈ సినిమా బంపర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమా విజయం సాధించడానికి ముఖ్య కారణం కోటా శ్రీనివాసరావే. "తమ్మీ.. నేను మినిస్టర్ కాశయ్యను మాడట్లాడతాండ..", " హైదరబాదుకు రేల్ గాడీలా పోయేటందుకు.. టిక్కెట్ కొనోటెందుకు పైసల్ ఉన్న పతోడు.. పజాసామ్యం గురించి మాట్లాడటోడే.." అంటూ తెలంగాణ యాసలో డైలాగ్‌లు పలికి ప్రేక్షకులతో చప్పట్లు కొట్టించారు. ఆ సినిమాతో తనకు చాలా పేరొచ్చిందని కోటా చాలా సందర్భాల్లో చెప్పారు. ఇదిలావుంటే కోట శ్రీనివాసరావు 10 జులై 1942 ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా కంకిపాడులో జన్మించారు. ఆయనకు చిన్నప్పటి నుంచే నాటకాలపై మక్కువ ఎక్కువ. స్టేట్ బ్యాంకులో ఉద్యోగం చేస్తుండగానే తన నటనా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకున్నారు. 1968లో రుక్మిణి దేవిని వివాహమాడిన కోటాకు.. ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. కుమారుడు కోటా ప్రసాద్ 2010లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఇది ఆయణ్ని తీవ్రంగా కలచివేసింది.దసినిమాలకే పరిమితం కాకుండా రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేశారు కోటా. విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికై 1999 నుంచి 2004 వరకు ప్రజలకు సేవ చేశారు. కళా రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా 2015లో భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. 9 నంది పురస్కారాలను ఆయన తన ఖాతాలో వేసుకున్నారు.

# క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడి

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ జాగృతి కండువాలు వేసుకున్న కొందరు దాడికి పాల్పడ్డారు. ఆఫీసు సిబ్బందితో పాటు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. అద్దాలు, కుర్చీలు, బల్లలు విరిగొట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జాగృతి కార్యకర్తలు ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. దాడి జరిగిన సమయంలో మల్లన్న ఆఫీసులోనే ఉన్నారు. కార్యాలయంలోని గదిలో ఉంచి మల్లన్నకు గన్‌మెన్లు రక్షణ కల్పించారు. భారీగా జాగృతి కార్యకర్తలు ఆఫీసులోకి చొచ్చుకురావటంతో పరిస్థితి అదుపుతప్పింది. దీంతో మల్లన్న గన్‌మెన్ ఐదు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. కాగా, ఆఫీసులోని అద్దాలు ధ్వసం కావటంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మల్లన్న చేతికి కూడా స్వల్పంగా గాయమైంది. దీంతో ఆఫీసు మొత్తం రక్తంతో తడిసిపోయి భీతావాహ పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితిని పోలీసులు అదుపులోకి తీసుకొచ్చారు. ఇదిలావుంటే ఎమ్మెల్సీ కవిత ప్రస్తుతం బీసీ వాదాన్ని ఉద్యమాన్ని తెరపైకి తీసుకొచ్చారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కవిత చర్యలను తప్పుబడుతూ తీన్మార్ మల్లన్న తన యూట్యూబ్ లైవ్ షోలో వ్యక్తిగత విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలే జాగృతి కార్యకర్తల ఆగ్రహానికి కారణమయ్యాయని తెలుస్తోంది. ఈ దాడి బీఆర్ఎస్ మద్దతుదారులు, ముఖ్యంగా జాగృతి కార్యకర్తలచే జరిగిందని తీన్మార్ మల్లన్న మద్దతుదారులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దాడికి పాల్పడిన వారిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. తీన్మార్ మల్లన్న కార్యాలయంపై గతంలో కూడా పలుమార్లు దాడులు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు, విమర్శల కారణంగా తరచుగా వార్తల్లో నిలుస్తుంటారు. ఈ దాడి తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉంది. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలు సహజమే అయినప్పటికీ, కార్యాలయాలపై దాడులు చేయడం, ఆస్తి నష్టం కలిగించడం వంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మేడ మీద మేడ అనుమతి ఏడా?

మొదటిపేజీ తరువాయి..

పట్టించు కోవడం లేదు..వివరాల్లోకి వెలితే కొత్తపేట లోని అష్ట లక్ష్మి కామన్ రోడ్డులో ఏలాంటి అనుమతులు లేకుండా సెల్లార్ తో పాటు కమర్షియల్ భవనం నిర్మిస్తున్నాడు. ఆరోడ్డు 60 ఫిట్ల రోడ్డుగా మాస్టర్‌ప్లాన్‌లో ఉన్నప్పటికి ఏలాంటి సెట్‌బ్యాక్ లేకుండా అక్రమంగా నిర్మాణం కొనసాగుతుంది. ఈ నిర్మాణం విషయంలో పలువురు టౌన్ ప్లానింగ్ అధికారులకు పిర్యాదు చేస్తే కేవలం నోటీసులు ఇచ్చిన అధికారులు అందిన కాడికి దండుకొని చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు వెలువాడుతున్నాయి. అనుమతుల రూపంలో ప్రభుత్వనీకిరావాల్సిన అదయానికి గండికొడుతున్న అధికారులు కేవలం మా జేబులు నిండితే చాలు అన్నట్లు వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా జోనల్ కమీషనర్ సంబందించిన అక్రమ నిర్మాణానికి గుర్తించి తగినచర్యలు తీసుకోవాలని ప్రజలు సదరుకాలనీ వాసులుకోరుతున్నారు..

# ఉజ్జయిని అమ్మవారికి పొన్నం మొక్కులు

మొదటిపేజీ తరువాయి..

దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉజ్జయినికి బోనాలు సమర్పించడానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. దీంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తుల సౌకర్యార్థం 6 క్యూలైన్లు ఏర్పాటు చేశారు.అలాగే బోనాలు సమర్పించడానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా రెండు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. శివసత్తులకు ప్రత్యేకంగా మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు ఆర్పీరోడ్, బాట షో రూం నుంచి ప్రవేశం కల్పించారు. దేవాలయానికి భక్తులు వెళ్లేందుకు వివిధ మార్గాల్లో పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశారు. లష్కర్ బోనాల జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఉజ్జయిని మహంకాళి బోనాలకు పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నారు. సుమారు 2500 మంది పోలీసులు బందోబస్తు చేస్తున్నారు. లా అండ్ ఆర్డర్, షీ టీమ్స్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు. ప్రత్యేకంగా 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకోనున్నారు. వీరితోపాటు సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పీఎల్ శ్రీనివాస్, సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ అమ్మవారిని దర్శించుకున్నారు. దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య, కమిషనర్ ఐ వెంకటరావు, నార్త్ జోన్ డీసీపీ రష్మిక పెర్మల్ భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు చేపడుతున్నారు.

# మిమ్మల్ని పాతాళానికి తొక్కేస్తా

మొదటిపేజీ తరువాయి..

కార్యాలయంపై జరిగిన దాడిలో కవిత అనుచరులు గన్‌మెన్ నుండి తుపాకీ లాక్కొని కాల్పులకు ప్రయత్నించారని మండిపడ్డారు. కవిత ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా మిమ్మల్ని పాతాళానికి తొక్కేస్తానని శపథం చేశారు.హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉదయం 11.30 గంటల సమయంలో 30 మంది తన కార్యాలయంపై దాడి చేశారని మల్లన్న చెప్పారు. తన గన్‌మెన్లు ఆపడానికి ప్రయత్నించినా తోసుకుంటూ లోపలికి వచ్చారని తెలిపారు. కవిత అనుచరుల దాడిలో తన చేతికి గాయమైందని చెప్పారు. తన గన్‌మెన్ నుంచి తుపాకీ లాక్కొని కాల్పులు జరిపేందుకు ప్రయత్నించారని మల్లన్న ఆరోపణలు చేశారు. ఈ తరహా దాడులు చేసినంత మాత్రాన బీసీలు, అణగారిన వర్గాల కోసం చేసే ప్రయత్నాలు ఆగవని మల్లన్న స్పష్టం చేశారు. మరింత ఉత్సాహంతో ముందుకెళ్తామని ఆయన అన్నారు. ఇలాంటి వాటికి తాను భయపడనని ఆయన తేల్చి చెప్పారు. 'రాసి పెట్టుకోండి.. రానున్న మూడేళ్లలో మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కే బాధ్యత మాది" అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బీసీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో తాము పోరాడుతున్నామని మల్లన్న తెలిపారు. ప్రభుత్వం తమ సలహాలను స్వీకరిస్తోందని, పొరపాట్లు జరిగితే సరిచేసుకుంటోందని ఆయన అన్నారు. ఈ విషయంలో కవితకు ఎందుకు బాధ కలుగుతుందో అర్థం కావడం లేదని మల్లన్న ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసం అయితే కేసీఆర్‌ను అడగాలని ఆయన సూచించారు. ఎమ్మెల్సీ కవితకు తండ్రి కేసీఆర్, అన్న కేటీఆర్‌పై ఉన్న కోపం.. తమపై చూపిస్తే కుదరదని మల్లన్న అన్నారు. 10 ఏళ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని మీ కుటుంబం దోచుకుందని మల్లన్న ఆరోపించారు. ఇలాంటి దాడులతో మరింత దిగజారి ప్రజల్లో చులకన కావడం తప్ప ఇంకేమీ ఉండదని ఆయన అన్నారు. సహచర ఎమ్మెల్సీపై దాడులకు ప్రేరేపించిన కవిత ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని మల్లన్న డిమాండ్ చేశారు. 'మా కార్యాలయంలో పడిన రక్తపు మరకల సాక్షిగా ప్రజాక్షేత్రంలోకి వెళ్తాం' అని ఆయన అన్నారు.

# నిన్ను వదిలిపెట్టేది లేదు..


- తీన్మార్ మల్లన్న కవిత ఫైర్
- మల్లన్నపై మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు
- ఎమ్మెల్సీ పదవి తొలగించాలని డిమాండ్
- రాజకీయాల్లోకి మహిళలు రావాలంటే భయపడే పరిస్థితి
- ఫైరింగ్ ఘటనపై విచారణ చేయించాలి

(నేటి ప్రభాత సూర్య-పొలిటికల్ బ్యూరో)

ఓవైపు తీన్మార్ మల్లన్న కార్యాలయంపై తెలంగాణ జాగృతి కార్యకర్తలు దాడి చేయగా.. ఆ సందర్భంగా చోటు చేసుకొన్న గన్ ఫైర్ ఘటనలపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.నిన్నువదిలిపెట్టేది లేదు తీన్మార్ మల్లన్న జాగ్రత్త అని ఆమె మాస్ వార్నింగ్ ఇచ్చారు. అదేసందర్భంలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై శాసనమండలి ఛైర్మన్ కు కవితా ఫిర్యాదు చేశారు. ఆయన శాసన మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు తీన్మార్ మల్లన్న తన పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం పైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఈరోజు తనపైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసిన కవిత అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ ఇన్ఫెక్షన్సందర్భంగా మల్లన్నకు హెచ్చరికలుజారీ చేశారు. తెలంగాణలో ఆడబిడ్డలంటే ఎంతో గౌరవం ఉంటుందని, బిసి బిడ్డల్లో గౌరవించే అవకాశం మెండుగా ఉంటుందని పేర్కొన్నారు. రాజకీయాల్లో మహిళలపైన పరుష పదజాలం వాడడంతో రాజకీయాల్లోకి మహిళలు రావాలంటే భయపడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ జాగృతి విషయంలో బీసీ రిజర్వేషన్ల అమలుకై పోరాటం చేస్తూనే ఉన్నామని పేర్కొన్న కవిత, మీరు బీసీ బిడ్డా కాబట్టి ఏదీపడితే అదీ మాట్లాడితే సరికాదు అంటూ అభిప్రాయం వ్యక్తం చేశారు. తీన్మార్ మల్లన్న మాట్లాడిన మాటలకు మావాళ్ళకు కోపం వచ్చి నిరసన వ్యక్తం చేశారని పేర్కొన్నారు.ఇంత మాత్రనికే గన్ ఫైర్ చేసి చంపేస్తారా అంటూ ప్రశ్నించారు.ఒక ఆడబిడ్డ ప్రశ్నిస్తే సహించలేక పోతున్నారా? అని నిలదీశారు. ఇక ఊరుకునే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. దీనిపైన సీఎం రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి, లేదంటే మీరు వెనకనుండి మాట్లాడించారని భావించాల్సి ఉంటుంది అని అన్నారు. తను శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిశానని, ఇప్పుడు సెషన్స్ లేవు కాబట్టి ఎథిక్స్ కమిటీకి పిర్యాదు చేయాలని ఛైర్మన్ సూచించారన్నారు. తీన్మార్ మల్లన్న జాగ్రత్త అంటూ హెచ్చరికలు జారీ చేశారు. తన పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనను వెంటనే ఎమ్మెల్సీ సభ్యత్వం నుండీ సస్పెండ్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేసి 24 గంటలు గడిచిన ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం అని ఆమె పేర్కొన్నారు. సీఎం, డీజీపీకీ రిక్వెస్ట్ చేస్తున్న.. ఫైరింగ్ మీద పూర్తి ఎంక్వైరీ చేయాలి అని ఆమె పేర్కొన్నారు.గతంలో సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు మహిళా జర్నలిస్టులను అరెస్టు చేశారు.తీన్మార్ మల్లన్న ఎవరు అసలు నన్నెందుకు అడ్డుకుంటాననీ అరుస్తూ గోలా చేస్తున్నాడంటూ కవిత ఆగ్రహంవ్యక్తం చేశారు.

## తీన్మార్ మల్లన్నపై మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా కించపరిచేలా వ్యాఖ్యలు చేశాడని ఆయనపై చర్యలు తీసుకోవాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత ఫిర్యాదు చేశారు. కమిటీ ఆన్ ఎథిక్స్ కు రిఫర్ చేయాలని ఆమె తన ఫిర్యాదు లేఖలో పేర్కొన్నారు. శాసనమండలి సభ్యురాలైన తనపైన శాసనమండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ అనుచిత వ్యాఖ్యలు చేశారని, గౌరవ చట్టసభల సభ్యుడిగా ఉన్న మల్లన్న ప్రజా ప్రతినిధి అయిన తనపైన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని రెండేళ్లుగా తాను ఉద్యమిస్తున్నట్టు తెలిపారు.



రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు ఢిల్లీ వేదికగా బీసీ గొంతుకు గా తను నిలిచానని రిజర్వేషన్లు కల్పించాల్సినదేనిని తన గొంతును బలంగా వినిపించానని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి చేసిన ఉద్యమాలకు దిగివచ్చే రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ శాసనమండలిలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు, విద్యా, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రెండు వేరువేరు బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించిందని తెలిపారు. ఈ బిల్లు చట్ట రూపం దాల్చడానికి ఆలస్యం అవుతున్న తరుణంలో ఢిల్లీ వేదికగా ఉద్యమం చేపట్టి కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి కూడా తీసుకువచ్చే ప్రయత్నం చేశామని ఆమె లేఖలో పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం పైన కూడా ఒత్తిడి తీసుకువచ్చామని ఆమె తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:**
గన్నేరువరం మండలం కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990-91లో పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 35ఏళ్ళ క్రితం విడిపోయిన విద్యార్థిని, విద్యార్థులు ఒకే చోట కలిసి తమ జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా 35సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరి కొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకొని రోజంతా గడిపారు. ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందచేస్తూ వేదికపైకి సగౌవరంగా తీసుకెళ్లారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ...ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, విద్యా బోధనలతో పాటు సమాజంలో మెలుకువలు నేర్పేది ఉపాధ్యాయులు అని అన్నారు. పట్టుదలతో చదివి ప్రతి ఒక్కరు నేడు మంచి జీవితాన్ని అనుభవిస్తున్నారని చెప్పారు. మున్ముందు కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెట్రోల్ వినియోగదారులకు సిల్వర్ కాయిన్ ఆఫర్



**మందమర్రి, జూలై 13 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):**
మందమర్రి పట్టణంలోని హెచ్.పి పెట్రోల్ బంక్ యజమాని కొంపల్లి రమేష్ వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్ ప్రకటించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎ పెట్రోల్, డీజిల్ వినియోగం పెరగాలనే లక్ష్యంతో ప్రతి నెల లక్కీ డ్రా ద్వారా ముగ్గురు కస్టమర్లకు సిల్వర్ కాయిన్లు బహుమతిగా అందజేస్తామని తెలిపారు. ఈ ఆఫర్ మూడునెలలపాటు కొనసాగనున్నదని, ప్రతి నెలా డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని వివరించారు. కస్టమర్లకు మెరుగైన సేవలందించడమే తమ లక్ష్యమని, ఈ రీతిన వినియోగదారుల ఆదరణ మరింత పెరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## గాంధారి దేవాలయంలో గనుల శాఖ మంత్రి ప్రత్యేక పూజలు



**మంచిర్యాల జిల్లా, జూలై 13 (ప్రభాత సూర్య ప్రతినిధి):**
మందమర్రి మండలం క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బొక్కలగుట్టలో ఉన్న ప్రసిద్ధ గాంధారి మైసమ్మ తల్లి ఆలయాన్ని ఆదివారం రోజు గనుల శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ గారు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి గారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తన మొక్కులు తీర్చుకున్నారు. తరువాత అమ్మవారి దర్శనంతో తనకు శాంతి, ఆనందం కలిగిందని తెలియజేశారు. "అమ్మవారి కృప ప్రతీ ఒక్కరిపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నా" అని మంత్రి అభిలషించారు.ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు మంత్రి గారికి స్వాగతం పలికి ఆలయ విశేషాల గురించి తెలియజేశారు.

## కవితకు పోస్ట్‌కార్డ్ ఉద్యమం కాదు, జవాబుదారీ అవసరం : గుండె రాణి ఘాటైన విమర్శలు



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్,అల్వాల దర్శన్ గౌడ్, (జూలై 13):**
"పోస్ట్ కార్డులతో వచ్చేదీ లేదు.. ఒరిగేది లేదు" అంటూ జాగృతి అధ్యక్షురాలు కవిత పై ఘాటు విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గుండె రాణి. కేశంపేట మండలం పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఆదివారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. "నీ వెనుక తెలంగాణ మహిళల మద్దతు లేదని స్పష్టంగా చెబుతున్నాం. నీవు లిక్కర్ స్కామ్ లో జైలుకు వెళ్లినదాన్ని మరిచిపోయావా?" అంటూ గట్టిగా ప్రశ్నించారు.కవిత శనివారం వేములనర్వ, కాకునూరు గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీపై చేసిన విమర్శలను ఆమె తప్పుబట్టారు. "మీ తండ్రి కేసీఆర్ పది సంవత్సరాల పాలనలో బీసీల రిజర్వేషన్లపై ఒక్క అడుగు ముందుకు వేయలేదు. నిధులు, నియామకాలపై మోసం జరిగిందని ప్రజలే చెబుతున్నారు. ప్రభుత్వ నిధులు మీ కుటుంబపు ఇంట్లోకి మాత్రమే వెళ్లినట్లు కనిపిస్తోంది," అని ఆరోపించారు.తెలంగాణను మీరు ఇవ్వలేదు విద్యార్థుల బలిదానంతో, సోనియమ్మ ఆశయంతో వచ్చినది, అని గుర్తు చేశారు. మీ తండ్రి గారి పాలనలో నిరుద్యోగ భృతి ఏమైంది..? డబుల్ బెడ్‌రూమ్‌లు ఏమయ్యాయి..? ప్రజల్ని మోసగించి, ఇప్పుడు మళ్లీ ఉద్యమాలపై మాటలు మాట్లాడటం హాస్యాస్పదం. మీ పోస్ట్‌కార్డ్ ఉద్యమం కన్నా, గతంలో జైలుకు వెళ్లిన లిక్కర్ స్కామ్ గుర్తుంచుకో," అని గుండె రాణి విమర్శించారు."మీరు బీసీలపై మాట్లాడటమే హాస్యంగా ఉంది. మీరు విమర్శించేందుకు అర్హులు కారు. ఖబడ్దార్!" అంటూ గట్టిగా హెచ్చరించారు. మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మ, అరుణ, సుజాత, కళమ్మ, ఆస్మా, లలిత, లక్ష్మి, మణెమ్మ, నరసమ్మ, చిన్నమ్మ తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

## అత్యాశ వద్దు, అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై రాజశేఖర్



**మందమర్రి :నేటి ప్రభాతా సూర్య.ప్రతినిధి జులై 13:**
అత్యాశ, అవగాహన లేకపోవడం వలనే సైబర్ నేరాలు పెరుగుతున్నాయని మందమర్రి ఎస్సై రాజశేఖర్ అన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు స్వీయ అప్రమత్తత, అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని ఆదివారం ఆయన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.
ప్రజలు 'డిజిటల్ అరెస్ట్' అనగానే భయపడవద్దని, అలాంటి కాల్స్ వస్తే నిర్భయంగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే యువత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్ళవద్దని ఎస్సై గట్టిగా హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే అనధికారిక లింకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాటిని క్లిక్ చేసి మోస పోవద్దని తెలిపారు. ఈ మధ్య కాలంలో కొంత మంది సైబర్ నేరగాళ్లు నకిలీ 'పీఎం కిసాన్', ' ఎస్ బి ఐ రివార్డ్' వంటి పేర్లతో ఏపీకే ఫైల్స్ ను వాట్సాప్, టెలిగ్రామ్ మరియు ఇతర సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా పంపిస్తున్నారని తెలిపారు. పొరపాటున ఇలాంటి లింక్స్ క్లిక్ చేసి అప్లికేషన్ ఇన్‌స్టాల్ చేస్తే మీ ఫోన్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీని ద్వారా మీ ఫోన్‌లోని ఓటీపీలు, బ్యాంక్ వివరాలు మరియు వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళతాయన్నారు. ఆ తర్వాత నేరగాళ్లు బాధితుడి వాట్సాప్ ఖాతాను హైజాక్ చేసి, అదే నకిలీ లింక్‌ను అతని కాంటాక్ట్స్‌లో ఉన్న వారందరికీ ఆటోమేటిక్‌గా పంపిస్తారని వివరించారు. ఈ మోసాల ద్వారా బాధితులు తీవ్రమైన ఆర్థిక నష్టాలకు, వ్యక్తిగత డేటా చోరీకి గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు.
ఇలాంటి నకిలీ ఏపీకి ఫైల్స్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే ప్రజలు వాట్సాప్‌లో వచ్చే అనుమానాస్పద లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయరాదని అన్నారు. పీఎం కిసాన్ ' యోజన లేదా ' ఎస్ బి ఐ రివార్డ్స్' పేరుతో ఏపీకే లింక్స్ వస్తే వాటిని వెంటనే డిలీట్ చేయాలని పేర్కొన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు లేదా ఓటీపీలను ఎవరితోనూ షేర్ చేయవద్దని సూచించారు. ప్రభుత్వ సంస్థలు గానీ, బ్యాంకులు గానీ ఇటు వంటి సున్నితమైన సమాచారాన్ని ఫోన్ల ద్వారా ఎన్నడూ అడగవని స్పష్టం చేశారు.సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలు ఎంత అవగాహన కలిగి ఉంటే, వాటిని అంత సమర్థవంతంగా తగ్గించవచ్చని, కావున ప్రతి ఒక్కరూ ఈ విషయాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు.

## మందమర్రి మున్సిపాలిటీలో మంత్రి వివేక్ వెంకటస్వామి మార్నింగ్ వాక్



### ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకున్న మంత్రి

**మంచిర్యాల జిల్లానేటి ప్రభాతా సూర్య ప్రతినిధి. జులై 13:**
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి గారు ఆదివారం ఉదయం మందమర్రి మున్సిపాలిటీలోని పలు కాలనీల్లో మార్నింగ్ వాక్ నిర్వహించారు. 23వ వార్డు బురుదగూడెం మరియు 5వ వార్డు సుభాష్ నగర్ ప్రాంతాల్లో మంత్రి గారు స్వయంగా పర్యటించి స్థానిక ప్రజలతో ముచ్చటించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎన్నో సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు సౌకర్యాల లోపం, మరియు అధికారుల నిర్లక్ష్యాన్ని హైలైట్ చేశారు.
అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేసిన మంత్రి గారు, వెంటనే స్పందించి సంబంధిత అధికారులను తిడుతూ, తగిన చర్యలు తీసుకోవాలని, సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలం నేపథ్యంలో వైరల్ జ్వరాల ప్రమాదం ఎక్కువగా ఉన్నందున, కాలనీల్లో పరిశుభ్రత పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.కాంట్రాక్టర్లు పనులను నిర్లక్ష్యం చేస్తే, వారు ఎంత బలమైన వారైనా బ్లాక్ లిస్టు చేయాల్సిందేనని మంత్రి గారు అధికారులను ఆదేశించారు.

## ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు




**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి.జులై 13:**
మందమర్రి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవం స్థానిక ఫోటో భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సంఘ అధ్యక్షులు శ్రీ పసుల వెంకటస్వామి గారు అధ్యక్షత వహించారు.
ఫోటోగ్రఫీ పితామహుడిగా పేరుగాంచిన లూయిస్ డాగురే గారి జెండాను ఎగురవేసి, ఆయన చిత్రపటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలనం చేశారు. అనంతరం సంఘం సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వడ్డకొండ కనకయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, ఉపాధ్య క్షులు లక్కిరెడ్డి అనిదర్ రెడ్డి, ఆర్. సుజిత్, నక్క పవన్, తాళ్లపల్లి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ప్ర చార కార్యదర్శులు పసుల రవి, రామసాని సురేందర్, కేశవేణి హరికృష్ణ,జూపాకచదిపాల్గొన్నారు.అలాగేసర్వసలహా దారులుగా నక్క తిరుపతి, ఎం.వి. సత్యనారాయణ, జాడి ముకుందం హాజరయ్యారు. మంచిర్యాల జిల్లా వర్కిం గ్ ప్రెసిడెంట్ శ్వాస తిరుపతి, కుటుంబ భరోసా ఇన్‌ఛార్జి నూనె సురేష్, జిల్లా, రాష్ట్ర, మండల స్థాయి పలువురు నాయకులు హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## 17న యువ విజ్ఞప్తి దీక్ష....

**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల కేంద్రంలోని నిర్మించాలని ఇప్పుడు నిర్మిస్తున్న ప్రదేశం సరైనది కాదని తెలుపుతూ ఈనెల 17న మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ కాంప్లెక్స్ వద్ద యువ విజ్ఞప్తి దీక్ష వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు యూత్ అధ్యక్షుడు గూడూరి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల పార్టీల నాయకులు, యువకులు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## తీన్మార్ మల్లన్నపై దాడి చేయడం అమానుషమైన చర్య

**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:**



తీన్మార్ మల్లన్న కార్యాలయంపై కల్వకుంట్ల కవిత అనుచరులు దాడి చేయడం అమానుషమని మేడిపల్లిలో ఉన్న క్యూ న్యూస్ కార్యాలయంపై జూలై 13, ఉదయం సుమారు 30 నుండి 50 మంది 'తెలంగాణ జాగృతి' కార్యకర్తలు అక్రమంగా ప్రవేశించి కార్యాలయాన్ని ధ్వంసం చేసి ఫర్నిచర్‌ను, కంప్యూటర్లను, ధ్వంసం చేయడం తమ పిరికితనానికి ప్రతీక అని, ఏదైనా ఉంటే చర్చలతో సాధించుకోవాలని, రాజకీయపరంగా పోరాడాలని రాష్ట్ర యువజన నాయకులు సంపతి ఉదయ్ కుమార్ గన్నేరువరం మండల కేంద్రంలో హెచ్చరించారు. తీన్మార్ మల్లన్న చేస్తున్న బీసీల పరిష్కార పోరాటాన్ని అడ్డుకోవాలనే ఈ కుట్ర చేస్తున్నారని, అలా చేయడం పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. తీన్మార్ మల్లన్న చేస్తున్న ఆనేక ఉద్యమాలను ఎవరు కూడా ఆపలేరని, ఇంకా మరింత ఉత్సాహంతో ముందుకు పోతాడనీ వ్యాఖ్యానించాడు. ఈ కార్యక్రమంలో సంపతి ఎల్లంరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఎల్ టి లైన్ వైరు తెగి బర్రె మృతి

**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:**



ప్రమాదవశాత్తు ఎల్టిలైన్ వైరు తెగి బర్రె మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం మండలంలోని పారువెల్ల గ్రామానికి చెందిన మాంకాళి కిష్టయ్యకు చెందిన బర్రెను వాగు సమీపంలోని వ్యవసాయ భూమిలో మేత మేస్తుండగా అకస్మాత్తుగా ఎల్ టి లైన్ వైరు తెగిపడి బర్రె మృతి చెందింది. సుమారు రూ 60 వేలు నష్టం వాటిల్లిందని పాడి రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. దీనికి సంబంధించిన విద్యుత్ అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.

## తాపీ మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

### సేవా కార్యక్రమాల్లో ముందుండే చెన్నయ్య



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 13):**
సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే తాపీ మేస్త్రీల సంఘం గౌరవ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య గారి ఆధ్వర్యంలో, ఫరూక్‌నగర్ మండలం బ్రమ్మం గారి మఠం పక్కనున్న మేడేంగూడెం గ్రామానికి చెందిన బాలరాజ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సహాయ కార్యక్రమం చెన్నయ్య నిస్వార్థ సేవా తత్పరతకు నిలువెత్తు నిదర్శనం.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు యాదయ్య, ప్రధాన కార్యదర్శి రామూర్తి, సభ్యులు అగ్గయ్య, రమేష్, శ్రీను, కృష్ణ, శంకరయ్య, హన్మంత్, సత్యనారాయణ, సత్యం, ఎం. కృష్ణ, జి. సత్యం, రాజు, సుదర్శన్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు. సహాయ కార్యక్రమం సందర్భంగా స్థానికుల హర్షం వ్యక్తం చేశారు . సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న పటేల్ రోడ్డు చెన్నయ్య పట్టణంలో గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తూ, మానవతా విలువలకు కట్టుబడి సేవలందిస్తున్న విధానం అభినందనీయం. అవసరంలో ఉన్నవారికి చేయూతనిస్తూ తాపీ మేస్త్రీల సంఘాన్ని ఆదర్శంగా నిలిపే ప్రయత్నం చేస్తున్నారు. వారిని పలువురు అభినందిస్తున్నారు.

## రాయలసీమ రాష్ట్ర సమితి ప్లీనరీ సమావేశంలో సీమ ప్రజల ప్రభంజనం

### రాయలసీమకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

### రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

### రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ జాతీయ అధ్యక్షులు డా.కుంచం వెంకటసుబ్బారెడ్డి

**అనంతపురం నేటి ప్రభాత సూర్య జూలై 13:**
రాయలసీమ ప్లీనరీ సమావేశం ఆదివారం అనంతపురం లో జరిగింది వచ్చిన ప్రతి ఒక్కరికి రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా ఈ రాయలసీమ ప్లీనరీ సమావేశంలో జాతీయ అధ్యక్షులుగా డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఆదివారం అనంతపురం లో జరిగిన రాయలసీమ రాష్ట్ర సమితి సమావేశాలకు ఇంత జన ప్రభంజనం రావడం ప్రత్యేక రాయలసీమ ఏర్పడుతుందనే నమ్మకం ఉందన్నారు. రాయలసీమ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కార్యాచరణ ప్రణాళిక పార్లమెంటులో ప్రత్యేక రాయలసీమ కోసం ఆర్టికల్ ప్రైవేట్ బిల్లు ప్రవేశపెట్టుట,రాయలసీమ ప్రజల గుండె చప్పుడు ప్రత్యేక రాయలసీమను అప్పటి మద్రాసు రాష్ట్రములో 1951లో వున్నటువంటి 12 జిల్లాలు (కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, రాయవేలూరు, క్రిష్ణగిరి, బళ్ళారి, రాయచూరు, చిత్రదుర్గ, కోలార్)లో కలిపి దీన్ని రాజ్యాంగబద్ధంగా ఎలా సాధించాలి అనే విషయం సీమ సంస్కృతి సాంప్రదాయాలైన ఉత్సవాలను, జాతరలను ప్రభుత్వమే ఘనంగా జరిపించాలని డిమాండ్ చేశారు.
అలాగే స్వాతంత్ర్యోద్యమ నాయకుల వర్ధంతి, జయంతులను ప్రభుత్వమే నిర్వహించాలి, వాటి స్మారకాలను ప్రభుత్వ అభివృద్ధి చేయట, సీమవాసులకు దళితబంధు, రైతు బంధు పేరుతో ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వములు సంయుక్తంగా కేటాయించాలని
తెలుగు విశ్వ విద్యాలయాన్ని రాయల సీమలో స్థాపించడం, రాయలసీమలోని విశ్వ విద్యాలయాలకు ప్రత్యేక నిధులు సమకూర్చడం తిరుపతి తిరుమల దేవస్థానంలో రాయలసీమ యువతీ యువకులకు ఎక్కువ భాగం ఉద్యోగ అవకాశాలు కల్పించడం, దేవస్థానం నిధులను సీమకే కేటాయించుట రైతులకు ప్యాకేజీని ఏర్పాటు చేసి, ధాన్యాన్ని రైతు నేరుగా అమ్ముకునే విధంగా ఏర్పాటు చేయుట గురించి
రాయలసీమలోని అన్ని పరిశ్రమలలో సీమలోని నిరుద్యోగులకు 80శాతం ఉద్యోగాలు కేటాయించాలని కోరారు. రాయలసీమలో పెండింగులో వున్న ప్రాజెక్టులన్నింటిని త్వరితగతిన పూర్తి చేయించుకొనుట రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం హామీ యిచ్చిన ప్రకారం రాయలసీమలో ఉక్కు
పరిశ్రమ ఫ్యాక్టరీ త్వరితగతిన ఏర్పాటుకు కృషి రాయలసీమలోని ప్రతి జిల్లాలో సాఫ్ట్వేర్ కారిడారు ఏర్పాటు చేయుట ప్రభుత్వ ఉద్యోగులకు అమలుచేస్తున్న సి.పి.యస్.ను రద్దు చేయుట
కేంద్ర ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధికి 10 లక్షల కోట్ల రూపాయలు కేటాయించుట
విశాఖపట్టణంనకు కేటాయించిన రైల్వేజోన్ ను రద్దుచేసి గుంతకల్లో రైల్వేజోన్ ఏర్పాటు చేసి
రాయలసీమ ప్రాంతాలకు పారిశ్రామిక కారిడార్లు ఏర్పాటు చేసినచో వెనుకబడిన
రాయలసీమలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలతో పాటు భూముల
విలువలు పెరుగుతాయని తెలిపారు. ఈ విషయాలపై సమగ్ర నివేదిక తయారు చేసి ఆమోదం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారలకు
పంపి ఆమోదం పొందేందుకు కలెక్టర్ లకు కోరుతామన్నారు. ఈ ప్లీనరీ సమావేశాలకు వచ్చి ఇంత ఘనవిజయం సాధించినందుకు సీమ ప్రజలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల అశోక్ కుమార్, పోగుల కళావతి, డా. సోమ సుందర్ రెడ్డి, కె. రామంజుల రెడ్డి, కార్తీక్ రెడ్డి, రాఘవరెడ్డి, రంగారెడ్డి, వలి, కలిం, రంగారెడ్డి, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫా ఫిట్‌నెస్ సెంటర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి





**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 13):**
ఫిట్‌నెస్‌తో శారీరక, మానసిక దృఢత పెరుగుతుంది చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ఫా ఫిట్‌నెస్ సెంటర్‌ను కొత్తూర్ మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..ఫిట్‌నెస్ ఉన్నపుడే మనం శారీరకంగా ఆరోగ్యంగా మానసికంగా స్థిరంగా ఉండగలం ప్రతి ఒక్కరూ ఆరోగ్యపరంగా చురుకుగా ఉండేందుకు ఫిట్‌నెస్‌ను జీవిత శైలిలో భాగంగా మార్చుకోవాలి అని పేర్కొన్నారు.ఫిట్‌నెస్ సాధన వల్ల శారీరక బలం మాత్రమే కాక, మానసిక స్పష్టత, భావోద్వేగ నియంత్రణ లాంటి అంశాలు కూడా మెరుగవుతాయని చెప్పారు. అనంతరం, ట్రైనర్ సూచనలతో ఆయన స్వయంగా కొంతసేపు ఫిట్‌నెస్ సాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ కాంగ్రెస్‌అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వం, రాజేందర్ రెడ్డి, మురళీమోహన్ (అప్పి), మాజీ జడ్పీటీసీ సాయికృష్ణ, శేఖర్ గౌడ్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి : పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 13):**
యువత చెడు మార్గాల్లో పోకుండా, ఫిట్‌నెస్‌పై దృష్టి సారించి తమ లక్ష్యాలను చేరుకోవాలి. రక్షణ రంగం, పోలీస్ శాఖల వంటి ఉద్యోగాలలోకి చేరాలంటే ఆరోగ్యంగా ఉండటం ఎంతో అవసరం అని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని జడ్చర్ల రోడ్‌లో మహేష్, ఉదయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆల్ఫా ఫిట్ నెస్ సెంటర్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..యువత చెడు మార్గాల్లో పోకుండా, ఫిట్‌నెస్‌పై దృష్టి సారించి తమ లక్ష్యాలను చేరుకోవాలి. రక్షణ రంగం, పోలీస్ శాఖల వంటి ఉద్యోగాలలోకి చేరాలంటే ఆరోగ్యంగా ఉండటం ఎంతో అవసరం" అని తెలిపారు.ఇలాంటి ఫిట్‌నెస్ సెంటర్లు యువతకు మోటివేషన్ కలిగించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కేంద్రాన్ని నేను కూడా వ్యక్తిగతంగా సద్వినియోగం చేసుకుంటాను అని తెలిపారు. యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించి జీవితంలో ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోహన్ సింగ్, చేగు సుధాకర్, చెట్ల వెంకటేష్, చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, ఋషికేష్, గుడాల రమేష్, సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత



**నేటి ప్రభాత సూర్య**
చోడవరం వాసవి మాత ఆలయంలో వేం చేసియున్న ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆషాడ బహుళ విద్య పరచుకరించుకొని ఆదివారం శాఖంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు పళ్ళు ఆకుకూరలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అన్నకి మంది భక్తులు అమ్మ వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం దంపతులచే ఒడిబియ్యం సమర్పించి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## పేదవారికి అండగా కూటమి పాలన: ఎమ్మెల్యే



**నేటి ప్రభాత సూర్య**
పట్టణలోని 23వ వార్డులో ఆదివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో శాసనసభ్యులు,నాయకులు, కార్యకర్తలతో కలిసి డోర్ టూ డోర్ కార్యక్రమంలో భాగంగా నేరుగా ప్రజల వద్దకు వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించటం జరిగింది. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15 వేలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులు, వితంతువులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు, కిడ్నీ, కాలేయం, తలసిమియా బాధితులకు 10 వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేలు, దీపం పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, 16, 347 డీఎస్సీ ఉద్యోగాలు, పోలీస్ శాఖలో నియామకాలు, అదేవిధంగా ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చి ప్రజలను ఆర్థికంగా అభివృద్ధిగా చేయడమే కాకుండా రాష్ట్రం అభివృద్ధి చేయటం, ఉపాధి కల్పన దిశగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన లో దూసుకు వెళ్తుందని అన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ అమలు చేయటం జరుగుతుందని అన్నారు. ప్రజల వద్ద ఎదురవుతున్న సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించాలని అధికారులకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, సురపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, జయరాజు, వేమగిరి వెంకట్రావు, స్థానిక తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి

### మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు

### బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 13):**
యువత స్వయంకృషితో ఎదిగి 10 మందికి ఉపాధి కల్పించాలని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బీలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలో నందు వనపర్తి గ్రామంలో ఎండి సాజిత్, %మీా% చికెన్ సెంటర్ మార్కెట్ ను రాచర్ల వెంకటేశ్వర్, శేఖర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధితో ఎదుగుతూ పలువురికి తోడ్పడాలని సూచన చేశారు. సమాజంలో ఆర్థికంగా ఎదగడానికి ఏ వృత్తినైనా ఎంచుకొని కష్టపడి పనిచేయాల న్నారు. అప్పుడే కుటుంబం ఆర్థికంగా బలపడి, అత్తమ్మ పిల్లలను బాగా చదివించి వృత్తి నైపుణ్యంలో ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి, భాషయ్య, ముచ్చర్ల వెంకటేష్, పంది సుధాకర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కె.జి.హెచ్ ట్రైబల్ సెల్ తనిఖీ చేసిన డా. టి. విశ్వేశ్వర నాయుడు

**నేటి ప్రభాత సూర్య**



అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు ఆదివారం విశాఖపట్నం కింగ్ జార్జ్ హాస్పిటల్ (కె.జి.హెచ్) ట్రైబల్ సెల్ ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల పరిధి రిఫరల్ సేవలు ద్వార గిరిజన రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించే దిశగా కె.జి.హెచ్ లో చేర్పించి ప్రత్యేక వైద్యుల ఆద్వర్యంలో వైద్య పరీక్షలు, చికిత్సలు, ఆపరేషన్లు మున్నగునవి జరపడం జరుగుచున్నదన్నారు.గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో పూర్వ ప్రాజెక్టు అధికారి, ఐ.టి.డి.ఏ పాడేరు వారు అయిన నాగులపల్లి శ్రీకాంత్ ప్రత్యేక చొరవతో అప్పటి పాడేరు డివిజన్ పరిధి వైద్యాధికారులు డా. టి. విశ్వేశ్వర నాయుడు, డా. ఏ.ఎస్.ఎల్ వి శాస్త్రి డా. సి యం ప్రసాద్ వారి ద్వార ప్రణాళికను సిద్ధం చేసి అప్పటి విశాఖపట్నం జిల్లా కలెక్టర్, కె.జి.హెచ్ సూపరింటెండెంట్ సహకారంతో జులై - 2005 సం.లో విశాఖపట్నం కింగ్ జార్జ్ హాస్పిటల్ (కె.జి.హెచ్) ఆవరణలో ట్రైబల్ సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కె.జి.హెచ్ సూపరింటెండెంట్, ట్రైబల్ సెల్ వైద్యాధికారితో బ్యాంకు జాయింట్ ఎకౌంట్ తీసుకొని తక్షణమే 5 లక్షల నగదును అకౌంట్ లో జమ చేయడం జరిగిందన్నారు. రిఫరల్ సేవలకై కె.జె.హెచ్ కు అధిక సంఖ్యలో వస్తున్న గిరిజనులకు టైబల్ సెల్ ద్వార మెరుగైన వైద్య సేవలు, సూచనలు, సలహాలు అందిస్తూ ఇప్పటికి 20 వసంతాలు పూర్తిచేసుకున్నట్టు తెలుపుతూ టైబల్ సెల్ వైద్యాధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.విశాఖపట్నం కె.జి.హెచ్‌లో ఉన్న ట్రైబల్‌సెల్‌కువిశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల పరిధి ఐ.టి.డి.ఏల ప్రాజెక్టు అధికారులు అధిక నిధులను వెచ్చిస్తూ గిరిజన రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు వైద్యాధికారుల సలహా మేరకు అందుబాటులో లేని అతి ముఖ్యమైన పరీక్షలు ప్రైవేటు ల్యాబ్‌లలో జరుపుట, అందుబాటులో లేని మందులను కొనుగోలు చేసి అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.కె.జి.హెచ్ లో వైద్య సేవలు పొందుతూ మరణించిన రోగులకు వారి స్వగ్రామానికి మృతదేహాలను తక్షణమే చేర్చుట కొరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వారి ఆద్వర్యంలో 3 అంబులెన్స్ లను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఇద్దరు డ్రైవర్లు విధులను నిర్వహించడం జరుగుచున్నదని,మరొకరిని బర్తి చేయవలసి ఉన్నదని, వైద్యాధికారులు, సిబ్బంది అన్నీ వేళల అందుబాటులో ఉంటూ విధులను నిర్వహిస్తున్నారని తెలిపారు.ప్రస్తుతం గిరిజన రిఫరల్ రోగుల వివరాలను రికార్డులలో నమోదు చేయడం జరుగుతున్నందున అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వారు కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డా. శివానంద్ ల ఆద్వర్యంలో ట్రైబల్ సెల్ ను ఆదునీకరణ జరుపుతూ రోగుల వివరాలు నమోదు కొరకు కంప్యూటర్,ఫర్నిచర్ మొదలుగొన్నవి సిబ్బందికి అందించనున్నట్లు తెలియజేశారు. రిఫరల్ చికిత్సల కొరకు కె.జి.హెచ్ ట్రైబల్ సెల్ కు వచ్చే గిరిజన రొగులు వైద్య సలహాల కొరకు ఈ క్రింది తెలిపిన ఫోన్ నంబర్ 6303921375ను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశాఖపట్నం కింగ్ జార్జ్ హాస్పిటల్ (కె.జి.హెచ్) ట్రైబల్ సెల్ వైద్యాధికారి డా. సంపత్ సిబ్బంది పాల్గున్నారు.

## విలక్షణ నటనకు కొత్త అర్థం చెప్పిన నటుడు కోట శ్రీనివాసరావు మృతి

**మరణానికి ముందే మానసికంగా**

**నన్ను చంపేశారు**

**తన మరణం గురించి కోటా చివరి మాట.బతికి**

**ఉండగానే చంపేశారు**

**ఆయన మరణ వార్తతో ఇండస్ట్రీలో విషాదఛాయలు**



**నేటి ప్రభాత సూర్య**
విలక్షణ నటనకు, విలనిజానికి కొత్త అర్థం చెప్పిన లెజెండరీ నటుడుకోట శ్రీనివాసరావు కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్న కోటా శ్రీనివాసరావు ఆదివారం (జూలై 13) తెల్లవారు జామున
ఫిల్మ్ నగర్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు.
దాదాపు నాలుగు దశాబ్దాలుగా 750 పైగా చిత్రాల్లో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించి కోటా మరణం ప్రతి సినిమా అభిమానికి తీరని లోటే. ఓ పది మంది మేటినటుల లిస్ట్ తీస్తే అందులో కోటా తొలి స్థానాల్లోనే ఉంటారంటే ఆయన మేటి నటన ఏ స్థాయిలో కోట లు దాటిందో అర్థం చేసుకోవచ్చు.
ఆయన మరణ వార్తతో ఇండస్ట్రీలో విషాదఛాయలు
ఆయన మరణ వార్తతో ఇండస్ట్రీలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ తరుణంలో టైమ్ వచ్చినప్పుడు ఇక మనకి టైమ్ ఉండదు' అంటూ తన మరణం గురించి గతంలో కోటా చెప్పిన మాటలు గుర్తుకు చేసుకుంటున్నారు అభిమానులు. కోటా శ్రీనివాసరావు గతంలో అనారోగ్యం పాలైనప్పుడు కోటా చనిపోయారంటూ ఆయన బతికి ఉండగానే చంపేశాయి కొన్ని మీడియా సంస్థలు. ఆ తరుణంలో ఆయన ఆ వార్తల్ని ఖండిస్తూ మాట్లాడిన మాటలు వైరల్ అవుతున్నాయి.
ఈ ఇంటర్వ్యూలో కోటా ఏమన్నారంటే ఆర్టిస్ట్‌కి ఓ టైమ్ అంటూ వస్తుంది.ఆ టైమ్ వచ్చిందంటే నీకు ఇక టైమ్ ఉండదు. ఆ టైమ్‌లోనే అన్ని రకాలుగా జాగ్రత్తగా ఉండాలి. ముందుగా జాగ్రత్త తీసుకోవాల్సిన విషయం ఏంటంటే బిహేవియర్. మన ప్రవర్తనే మనకి పని కల్పిస్తుంది. అది బాగుంటే బాగుంటావ్. లేదంటే ఆస్తులు పోగొట్టుకుని అడుక్కోవాల్సిన పరిస్థితి. ఇలాంటి వాళ్లని ఇండస్ట్రీలో ఎంత మందిని చూడలేదూ! ఆ భగవంతుడి దయవల్ల అలాంటివేం జరగలేదు. ఏదో వెళ్లిపోతాను. టైమ్ వచ్చినప్పుడు టైమ్ ఉండదు. ఆ టైమ్‌లోనే మనం జాగ్రత్తగా ఉండాలి.

**మరణానికి ముందే మానసికంగా నన్ను చంపేశారు**

వాడెవడో కోటా శ్రీనివాసరావు చచ్చిపోయాడని బతికుండగానే చంపేశాడు. నాకు ఆరోగ్యం బాలేదంటే బాలేదని చెప్తా! అందులో తప్పేం ఉంది. వయసు మీద పడినప్పుడు అన్నీ బాగోవు కదా! నాకు కాస్త అనారోగ్యంగా ఉంటే వాడు ఏకంగా చంపేశాడు. వాడ్ని పిలిచి గట్టిగా అరిచా! అది తప్పయ్యా అలా రాయడం. మీ నాన్నకి 70-80 ఏళ్లు వస్తే కాళ్ల నొప్పో కళ్ల నొప్పో ఏదొకటి వస్తుంది కదా! అలాగే నాకు కూడా వచ్చింది. నేను మనిషినే కదా. నాకు అనారోగ్యం వస్తుంది కదా. దాన్ని ఇలా చేసి చెప్పాల్సినంతం కర్మ ఎందుకు? తప్పు కదా! నా చావు మీద వార్త రాసి రూపాయి సంపాదిస్తావా? ఓసారి నేను పోయానని రాశారు. ఇంకోసారి సుశీల, జానకి ఇలా చాలామందిని చంపేశారు. సుశీల గారు ఎక్కడో అమెరికాలో ఉంటే నేను బాగానే ఉన్నాను నీ మీద ఇలా తప్పుడు వార్తలు రాయెుద్దని చెప్పారు. నాకూ అలాంటి పరిస్థితి తీసుకొచ్చారు. మనిషి బతికి ఉండగానే చంపేయడం దారుణం అంటూ తన మరణ వార్తల్ని తానే ఖండించుకుని నేడు ఇలా తుదిశ్వాస విడిచారు.

## పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్ వ్యహర శైలితో తెలుగు తమ్ముళ్లు నిరసన...?

**హరించే ప్రయత్నంలో మరొక్కరు**

**రెండు వర్గాలమధ్య బాహా బహి**



**నేటి ప్రభాత సూర్య**
పాడేరు నియోజకవర్గంలో ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి వ్యహర శైలి నచ్చక కార్యకర్తలు, అభిమానులు, నాయకులు మధ్య రోజు రోజుకు అసమ్మతి సెగ ముదురుతూనే వస్తుంది. ఇంచార్జ్ చెంతలో వున మరో నేత వారించే ప్రయత్నం చేస్తున్న ఫలితం లేకుండా పోతుంది. కార్యకర్తలు,అభిమానులు,నాయకుల మనోభావాలు,అభిప్రాయలుకాదని ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ తనకు అనుకూలంగా ఉన్న వారినీ, వైసీపీ నుంచి వచ్చిన వలస పక్షులను అందాల మెడ ఎక్కించే ప్రయత్నంలో ఇద్దరు చక్రం తిప్పి తమకు అనుకూలంగా నియోజక వర్గంలో చక్రం తిప్పాలని భావిస్తూ సంస్థ గత ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండల అద్యక్ష, కార్యదర్శులు నియామకాలు చేపట్టాలని చూస్తూ చేసిన ప్రయత్నాలు ఒకింత బెడిసికొట్టిందే అను కోవాలి. అయిన భట్టి విక్రమార్కలు పంతం విధాన డకుండా సీనియర్ నేతలు, నాయకులను కాదని ఇంచార్జ్ దూ కుడు మొ దలు పెట్టారు. దీంతో ఒకసారిగా నియోజక వర్గంలో ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి వ్యహర శైలి నచ్చక కార్యకర్తలు అభి మానులు నాయకులు నిరసన, ఆందోళన బాట పట్టారు. ఇం చార్జ్‌కి వ్యతిరేకంగా బహిరంగంగా ఆందోళన వ్యక్తం చేసే పరిస్థితి ప్రస్తుతం పాడేరు నియోజక వర్గంలో నెలకొంది. కొయ్యూరు మొదలు కొని పాడేరు వరకు అన్ని మండలంలో నిరసన సెగ ముదురుతూనే వస్తుంది అనడంలో ఏ మాత్రం సందేశమే లేదని చెప్పకతప్పదు. ఇద్దరి వ్యహర శైలి నచ్చక ఇప్పటికే రాజీ నామాలు చేయాలని నిర్ణయం తీసుకున్న సంగతి పాఠకులకు తెలిసిందే. అయిన ఏమాత్రం కూడా కార్యకర్తల అభిప్రాయం, నాయకుల మనోభావాలు అభిప్రాయలు, తీసు కోవాలనే ఒక నిర్ణయానికి రాలేదంటే ఇద్దరు ఒకటై నియో జకవర్గంలో ఎవరు ఏమైనా సంబంధం లేదనే అభిప్రాయంతో ఉన్నట్లు స్పష్టంగా అర్థం అవుతున్నట్లు ఉంది. నియోజకవర్గం లో గత వారం రోజుల నుంచి నిరసన సెగ ముదురుతూనే వస్తుంది. కానీ సీనియర్స్ ఎవ్వరు కూడా నోరు మెదపడం లేదు. ఎందుకంటే ఎవ్వరు చెప్పినా ఇంచార్జ్ ప్రస్తుతం వినే పరిస్థితిలో లేరు. ఇదే ధోరణి కొనకసాగితే రాబోయే రోజుల్లో పాడేరు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ కనుచూపులో కూడా కనబడని పరిస్థితి ఏర్పడక తప్పదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా మాజీ మంత్రి, మణికుమారి, సీనియర్ నేతలు బొర్రానాగరాజు,సుబ్బారావు,రమేష్ నాయుడు, ఎం వి ఎస్ ప్రసాద్, వంజాగి కాంతమ్మ, బొర్రా విజయ రాణి, జ్ఞానేశ్వరి, ఇలా చెప్పుకొంటూ పోతే నియోజకవర్గంలో అనేక మంది పట్టు ఉన్న నేతలే ఉన్నారు.కానీ ఎవ్వరిని కలుపుకుంటూ పోవడం లేదనే అభిప్రాయం ఎక్కువ మందిలో ఉన్న మాటా...? గాడిలో పెట్టే సరైనా నేత నియోజకవర్గంలో లేకపో వడం కూడా ఒకింత అసహనానికి గురి చేస్తున్న పరిస్థితి నెల కొంది. ఇంచార్జ్ వ్యహర శైలి నచ్చక పార్టీ కేడర్ చెల్ల చెదురు కాకముందే అధిష్టానం దృష్టి సారించి గాడిలో పెట్టక పోతే నియోజకవర్గంలో తెదేపా జెండా ఎగిరే అవకాశం లేనే లేదనే అభిప్రాయంతో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.ఎటు దారి తీస్తుందో వేచి చూడాల్సిందే...!?